# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 16 మార్చి 2023


## దుంగలు స్వాధీనం - నిందితులు పరార్

రైల్వేకోడూరు రూరల్, మార్చి 15 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అటవీ సమీప ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్సు అధికారి కృపానందం ఆధ్వర్యంలో 11 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని నిందితుల కోసం కూంబింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ఎర్రచందనం అక్రమ రవాణాపై నిఘా ఉంచామని, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కృష్ణయ్య**

రాయచోటి, మార్చి 15ప్రభాతవార్త:

జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం స్థానిక కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే కలెక్టరేట్‌లో ఏరా ్పటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెం.08561-293006కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. కంట్రోల్ రూమ్ నందు పిఆర్వో, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ట్రాన్స్‌కో, పోలీసు, రెవెన్యూ శాఖలకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. కావున జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ఇంటర్ పరీక్షలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చన్నారు.

## మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతం



కడప ఎడ్యుకేషన్, మార్చి 15, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా 92 పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం రోజు జరిగిన మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ ఒకేషనల్ సబ్జెక్టుల పరీక్షలకు గాను 22,413 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 987 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. దదీంతో 21,426 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి హాజరయ్యారు. మొత్తంగా 95.5 శాతం పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్ష కేంద్రాలను పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంచి పకడ్బందీగా నిర్వహించారు. పరీక్ష కేంద్రాలన్నిటినీ ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా జిల్లా ఆర్ఐఓ కార్యాలయంలో నుంచి మరియు విజయవాడ నుంచి రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరీక్ష కేంద్రాల అధికారులకు తగిన సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి గాను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నుంచి పరిశీలకుడిగా రవిశంకర్ నాయక్ బుధవారం రీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. ఆర్ఐవోతో పాటు నలుగురు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఐవో కార్యాలయం నుంచి ఇంటర్మీడియట్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ అధికారి ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షిస్తూ పరీక్ష కేంద్రాల్లోని అధికారులకు సూచనలు చేశారు. మొదటి రోజు స్క్వాడ్ బృందాలు పులివెందుల పరీక్ష కేంద్రంలో ఒకరిని, రాయచోటి పరీక్ష కేంద్రంలో ఒకరిని మాల్ ప్రాక్టీస్ కేసు కింద డీబార్ చేశారు. పరీక్ష కేంద్రాల చుట్టూ 144 సెక్షన్ విధించి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పరీక్ష కేంద్రాలకు 15 నిమిషాలు ముందుగానే చేరుకొనే విధంగా ప్రణాళిక తయారు చేసుకుంటే బాగుంటుంది.

## మైనార్టీలే టీడీపీ పట్టుకొమ్మలు

**- మైనార్టీ సోదరుల ముఖాముఖీ సమావేశంలో నారా లోకేష్**



బి.కొత్తకోట, మార్చి 15, ప్రభాతవార్త: యువగళం పాదయాత్రలో భాగంగా 2వ రోజు బి.కొత్తకోట మండలంలోని గుమ్మసాముద్రం సమీపంలోని విడిది కేంద్రంలో మైనార్టీల ముఖాముఖీ సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ మైనార్టీ సోదరులు చేదోడు అందించడంతోనే తెదేపా ముందుకెళ్తున్నదన్నారు. సీఎంగా పని చేసిన నందమూరి తారక రామారావు, చంద్రబాబునాయుడు సైతం ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా వివిధ రకాల రుణాలు మంజూరు చేసి భూమి లేని నిరుపేదలకు భూములు కూడా పంపిణీ జరిగిందన్నారు. మైనార్టీ ససోదరులకు అనేక పథకాలలో భాగంగా షాదీఖానాలకు డబ్బులు ఇవ్వడమే కాకుండా మౌలాలకు జీతాలు, కరబసాల అభివృద్ధితో పాటు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించామని ఆయన ముస్లింలకు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి చెందేలా పెద్దపీట వేసి బాధ్యత నాదే అని రాబోయే రోజుల్లో తెదేపా అదికారంలోకి రాగానే మైనార్టీల మిలాఖత్‌తో పాటు వారికి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ ముఖాముఖీ కార్యక్రమంలో మత పెద్దలు మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వస్తే మైనార్టీల సంక్షేమానికి ఇలాంటి సహాయ సహకారాలు అందిబోతున్నారని ప్రశ్నించగా గతంలో ఇమాంలకు వేతనాలు ఇచ్చామని, హజ్ యాత్రికులకు సబ్సిడీ కల్పించి సహాయం అందించామని, కానీ అధికారంలోకి వచ్చిన వైసీపీ మైనార్టీలకు ఏమీ చేశారో మీరే చెప్పాలన్నారు. బి.కొత్తకోటలో ఒక షాదీమహల్, ఒక ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాలు కట్టించామన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఇస్లామిక్ బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం యువతకు ఉద్యోగ అవకాశాలు మైనార్టీల అభివృద్ధికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే పాలిచ్చే ఆవును వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లు ఆయన అభివర్ణించారు. ఏ సమావేశంలో రాజంపేట టీడీపీ పార్లమెంటు అభ్యర్థి గంటా నరహరి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, మైనార్టీ నాయకులు మస్తాన్, షమీ ఉల్లా, రియాజ్ అలీఖాన్, హుసేన్ ఖాన్, ఫాజిల్, పలువురు ముస్లిం సంఘాల నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

**- ఒకరు డీబార్, 698 మంది గైర్హాజరు**

**- రాయచోటి పట్టణంలో 7 పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ**



రాయచోటి రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 52 పరీక్ష కేంద్రాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా 12671 మంది విద్యార్థులకు గాను 698 మంది గైర్హాజరు కాగా మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతూ రాయచోటి పట్టణంలోని సాయి కళాశాలలో ఒకరు డీబార్ అయ్యారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 11974 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాయి జూనియర్ కళాశాల, వీరభద్ర కళాశాల, ప్రతిభ జూనియర్ కళాశాల, రాజు జూనియర్ కళాశాల, సీఎన్ రాజు జూనియర్ కళాశాలలు కలిప 6 పరీక్ష కేంద్రాలతో పాటు ఎర్రగుంట్ల గురుకుల పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే కాకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులతో పాటు అధికారులు ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రం వైపునకు విద్యార్థుల తల్లిదండ్రులు కానీ, ఇతరులను కానీ, రానివ్వకుండా అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 9 గంటలకు గేట్లు మూసివేసి తాళాలు వేశారు. రాయచోటి పట్టణంలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడా ఎటువంటి మాస్ కాపీయింగ్ జరిగిన దాఖలాలు కానీ, విద్యార్థులు డీపార్ అయిన దాఖలాలు కానీ లేవు. తొలి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొదటి రోజు పరీక్షల నిర్వహణలో భాగంగా ఇంటర్ విద్య జిల్లా అధికారి కృష్ణయ్య రైల్వే కోడూరు పట్టణంలో పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నిజం బయటకు రావాలి.. న్యాయం గెలవాలి

**- వివేకా కుమార్తె సునీత**



మాట్లాడుతున్న వివేకా కుమార్తె సునీత

పులివెందుల, మార్చి 15, ప్రభాతవార్త :

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారెవరో తెలిసే వరకు వదిలేది లేదని, మా నాన్న మరణానికి కారణమైన ఎంతటి వారినైనా చట్టానికి పట్టించేంతవరకు వదిలిపెట్టనని వివేకా కుమార్తె డాక్టర్ సునీత అన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి నాల్గో వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన సమాధి వద్ద డాక్టర్ సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి, వైఎస్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ప్రార్థనలు చేశారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నిజం బయటకు రావాలి.. న్యాయం గెలవాలని, తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందేనన్నారు. హత్య ఎవరు చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు ఎవరికీ జరగకూడదన్నారు. అందుకోసమే తాను న్యాయం పోరాటం చేస్తున్నట్లు సునీత వెల్లడించారు. నిజం బయటకు రావాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉంటాయన్నారు. తనకు తెలిసిన విషయాలు దర్యాప్తు సంస్థకు డాక్యుమెంట్ల రూపంలో వెల్లడించానన్నారు. కొంతమంది దర్యాప్తు సంస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని, విచారణ సందర్భంగా ఎవరైనా మాట్లాడటం సరికాదన్నారు. దర్యాప్తు సంస్థలు, పోలీసుల విచారణ సక్రమంగా జరిగేలా అందరూ సహకరించాలని తెలిపారు. హత్యపై రాయలసీమలో ఇలాంటివి మామూలేనని, గతంలో కొందరు తేలిగ్గా మాట్లాడటం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తోంటే 30ఏళ్ల క్రితం గొడవలు మళ్లీ మొదలయ్యాయనిపిస్తోందన్నారు. నా పోరాటానికి ఆత్మీయులు, మా నాన్న అభిమానులు, తెలియని వాళ్లు ఎంతో మంది సహకరిస్తున్నారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు

**విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కలు - పట్టణంలో హల్‌చల్ చేస్తున్న పందులు**

**అంబర్‌పేట ఘటనలు బద్వేలులో జరిగే అవకాశాలు**

**ఏదైనా జరిగేంత వరకూ స్పందించని అధికారులు**

బద్వేలు, మార్చి 15 ప్రభాతవార్త :



బాలుడిని గాయపరిచిన కుక్కలు, పట్టణంలో సంచరిస్తున్న కుక్కలు.

పట్టణంలో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలు భయాందోళనకు గురికావడమే కాకుండా అంబర్‌పేట సంఘటనలు చోటుచేసుకున్నాక స్పందిస్తారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో కుక్కల దాడులు ఎక్కువైన నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకుంటుంటే బద్వేలులో మాత్రం ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. రఘునాథపురంలో బాలుడి పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. బాలుడి తల్లిదండ్రులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడి వల్ల పిల్లలకు పూర్తిస్థాయిలో నష్టం జరగడమా? లేక ఏదైనా ప్రమాదం జరిగేంత వరకూ అధికారులు స్పందించని తీరును ఎండగడుతున్నారు. ఈ మధ్య కాలంలో వరుసగా కుక్కలు పిల్లలపైనే కాకుండా పెద్దలపైన కూడా తిరగబడి దాడి చేసే పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు రోడ్డు మీదికి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇంటి ముందు ఆడుకుంటున్నా కూడా కుక్కలు, పందులు పిల్లలపైకి వస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడూ పిల్లలు ఇంటిలో ఉండరు కదా, అలా బయటికి వెళ్ళాలంటే వెంట తల్లిదండ్రులు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది. పక్కింట్లోకి పిల్లలు వెళ్ళాలన్నా ఇబ్బందిగా మారింది. ఏదైనా తినుబండారాలు తీసుకెళుతుంటుంటే పిల్లలపై దాడి చేసే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సంఘటనలు గతంలో బద్వేలులో ఎన్నో చోటుచేసుకున్నాయి. శివా నగర్, శ్రీకృష్ణదేవరాయ నగర్, మంగల కాలనీలలో పందులు నేరుగా పిల్లలపై దాడి చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు కుక్కల దాడి తీవ్రమై పిల్లలు భయం భయంగా బయటికి వస్తున్నారు. హైదరాబాదు అంబర్‌పేట సంఘటనలు ఎక్కడ చోటుచేసుకుంటాయో అని ఇంటి బయట కూడా పిల్లలను ఆడపించకుండా తల్లిదండ్రులు కాపలా కాస్తున్నారు. ఇదిలా ఉంటే బద్వేలులో కుక్కలు, పందులు, కోతుల సంచారం ఎక్కువగా ఉందని స్పందన లో 3 నెలల క్రితం కృష్ణదేవరాయ నగర్‌కు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేయగా అధికారులు స్పందించలేదు. నిన్న రాజంపేటలో ఒక బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. బద్వేలులో కూడా విపరీతంగా కుక్కలు ఉన్నప్పటికీ ఎప్పుడు ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందోనని భయపడుతున్నారు. అంతే కాకుండా ప్రమాదం జరిగేంత వరకూ అధికారులు చొరవ తీసుకోరా అంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కోదండరామస్వామి కళ్యాణోత్సవం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జెసి సాయికాంత్ వర్మ**



కోదండరామాలయంలో జెసి, కళ్యాణ వేదికను పరిశీలిస్తున్న జెసి

ఒంటిమిట్ట, మార్చి15, ప్రభాతవార్త:

ఏప్రిల్ 5న జరిగే సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం, కళ్యాణవేదిక, కోదండరామస్వామి దేవస్థానం వద్ద చేపట్టిల్సిన ఏర్పాట్ల పై మునిసిపల్ కమీషన్ సూర్యసాయిప్రవీణ్‌చంద్ తోకలిసి క్షేత్ర స్థాయిలో సూచనలు చేశారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ ఈనెల 30వతేదీనుండి ఏప్రిల్ 9వతేదీవరకు కోదండరామాస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయన్నారు. ముఖ్యంగా ఏప్రిల 5వ తేదీ జరిగే సీతారాముల వారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి వచ్చే ఆవకాశం ఉన్నందున పెద్ద సంఖ్యలో భక్తులతోపాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో ప్రణాళికాబద్ధంగా పటిష్ట ఏర్పాట్లుచేయాలని సంబందిత ఆదికారలను ఆదేశించారు. ఇందుకుగాను జిల్లా కలెక్టర్ విజయరామరాజు జిల్లా ఆదికారులకు ప్రత్యేక విదులనుకేటాయించారని, కేటాయించినవిదులను చిత్త శుద్దితో వారు నిర్వహించాలన్నారు. కళ్యాణోత్సవానికి సంబందించిన ఆలయంనుండి కళ్యాణ వేదికవరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబందించిన యంత్రా ంగం తరుపున వివిధ శాఖల ఆదికారులకు టిడిపి తరుపున ఆయా విభాగాలకు సంబందించిన ఆదికారుకు వివిద రకాల బాద్యతలు అప్పగించడం జరిగిందని, వారంతా సమన్వయంతో అప్పజెప్పిన బాధ్యతలను సంపూర్తిగా చేసి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంతేగాకుండా ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక కనీస వసతులను ఎలాంటి లోటుపాటు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాటు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు తాగునీరు భక్తులకు అన్నప్రసాదాలు విద్యుత్ సరఫరా,ట్రాఫిక్ కంట్రోల్ ఆర్టీసీ రవాణా సౌకర్యం సూచిక బోర్డుఏర్పట్లు కంట్రోల్ రూం సిసికెమారాలు విద్యుత్ అగ్నిమాపక వాహనాలు, 108 వాహనాలు, అత్యవసర మందులు వైద్య ఆరోగ్య సిబ్బంది తాత్కాలిక మెడికల్ క్యాంప్‌లు, అక్కడక్కడ హెల్ప్‌డెస్కులు, ఏర్పట్లు చేయాలని సంబందిత ఆదికారులను ఆయన ఆదేశించారు. అంతకు ముందుగా జెసి స్దానిక కోదండరామాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఆదికారులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ మార్యదలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంకటరమణ, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా పిడిలు యదుభూషన్‌రెడ్డి, ఆనంద్‌నాయక్, రామమెహన్‌రెడ్డి, డియస్‌పి వెంకట శివారెడ్డి, ఆధికారులు ప్రభాకర్‌రెడ్డి, సుదాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మీరాప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి,సిఐ పురుషోత్తంరాజు,యస్ఐ మదుసూదన్‌రావు, టిటిడి ఆధికారులు సుమతి, రామమూర్తి,చంద్రశేఖర్, డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, తహసిల్దార్

## వీఆర్వో సాక్షిగా అక్రమ గ్రావెల్ రవాణా

**- రైతుల మొర ఆలకించని వీఆర్వో - గతంలో కోతకు గురైన రైతుల భూములు**



సిద్దవటం, మార్చి 15, ప్రభాతవార్త:

ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘన జరుగుతుంటే ప్రభుత్వ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకుంటారు. కానీ ఇక్కడ అవేమీ కనబడడం లేదు. విషయంలోకి వస్తే మండలంలోని పెద్దపల్లె గ్రామ సర్వే నెంబర్ 592/1లో వంక పోరంబోకు భూమిగా ఉంది. ఆ భూమి బాకరాపేట గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం ససాయంత్రం ప్రభుత్వ అవసరాల నిమిత్తం జేసీబీ ట్రాక్టర్ల ద్వారా వంకలో గ్రావెల్ రవాణా జరుగుతుండగా స్థానిక రైతులు వీఆర్వో నానికి తెలియపరచడంతో అక్కడ నుంచి వేరే చోటకు మార్చడం జరుగుతుందని అక్కడ గ్రావెల్ రవాణా జరుగుతుందని చెప్పడం జరిగింది. కానీ గంట తరువాత తిరిగి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వంక పోరంబోకు భూమిలో జేసీబీ ట్రాక్టర్ల ద్వారా అక్రమ గ్రావెల్ రవాణా జరుగుతుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరినను రైతుల మొర ఆలకరించకుండా అక్రమ గ్రావెల్ రవాణాకు వీఆర్వో సాక్షిగా నిలబడ్డాడు. వంక పోరంబోకు భూమిలో ఏవైనా పనులు చేయాలన్నా ఇరిగేషన్ శాఖ అనుమతులు కచ్చితంగా తీసుకొని ఉండాలి. కానీ ఇక్కడ అవేమీ కనపడలేదు. గతంలో 2021లో వరదలు వచ్చినప్పుడు రైతుల భూములు కోతకు గురై రైతులకు భారీ నష్టం జరిగింది. తిరిగి వంకలో అక్రమ గ్రావెల్ రవాణాతో ఎక్కడ తమ భూములు కోతకు గురవుతాయోనని వీఆర్వో నానికి తెలియజేసినా రైతుల మొర ఆలకించకుండా ఉండడంపై రైతులు చేసేదేమీ లేక సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్‌కు తెలియపరిచి అక్రమ గ్రావెల్ రవాణాను అడ్డుకోవడం జరిగింది. భవిష్యత్తులో వరదలు వచ్చి రైతుల భూములు కోతకు గురైతే వీఆర్వో నాని బాధ్యత వహిస్తాడా ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులే చెప్పాలంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సిద్దవటం తహసీల్దారు శంకర్‌రావును వివరణ కోరేందుకు చరవాణి ద్వారా ప్రయత్నించగా తహసీల్దారు అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా అక్రమ గ్రావెల్ రవాణా జరుగుతుంటే ఉన్నతాధికారులకు తెలియజేసి వాహనాలను సీజ్ చేయాలన్న నిబంధన ఉన్నా అటువంటివి ఏమీ పట్టనట్లు వ్యవహరించిన అధికారిపై ఉన్నతాధికారులు విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు పలువురు కోరుకుంటున్నారు.

## జిల్లాలో భూ సర్వే పక్రియను వేగవంతం చేయండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీష పి.ఎస్.**

లక్కిరెడ్డిపల్లె, మార్చి 15, ప్రభాతవార్త:



మండలంలో భూములు రీ సర్వే పక్కాగా మండలంలో భూములు రీ సర్వే పక్కాగా నిర్వహించాలని అన్నమయ్య కలెక్టర్ గిరీష పేర్కొన్నారు బుధవారం మండలంలోని కస్తూరి రాజుగారిపల్లి పంచాయతీలోని పిచ్చుకుంటపల్లి, సిద్ధి రాజు గారిపల్లి గ్రామంల్లో భూమి రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ భూములు కచ్చితంగా రీ సర్వే చేయించుకొని వారి వారి పట్టాలు పొందాలని ఆయన సూచించారు. అలాగే పిచ్చుకుంటపల్లి గ్రామ పరిధిలో 300 ఎకరాలు భూమి పట్టా ఒకరి పేరుతో అనుభవం మరొకరి పేరుతో ఉందని గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సర్వేయర్‌కు తెలిపారు. అలాగే మండలంలో ఇళ్ల పట్టాలు ఎంత మందికి ఇచ్చారు, ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి అని ఆయన అడిగి తెలుసు కున్నారు. పెండింగ్ లేకుండా బిల్లులు సిమెంటు అందించి పక్కా గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఐ ఉపేంద్ర, జిల్లా సర్వేయర్ రాజు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ నరసింహులు, మండల సర్వేయర్ కరీముల్లా, సర్పంచ్ సి.నాగిరెడ్డి, వీఆర్వో లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

## పీబీసీ కాలువలో పడి తల్లి, కూతురు మృతి

పులివెందుల, మార్చి 15, ప్రభాతవార్త :



పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం గురిజాల గ్రామ సరిహద్దులోని పీబీసీ కాలువలోని నీటిలో ప్రమాదవశాత్తు పడి మోపూరి శ్యామలాదేవి(28), మోపూరి రమణమ్మ(52)లు మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. శ్యామలాదేవి మహిళా పోలీసుగా సింహాద్రిపురం సచివాలయం1లో విధులు నిర్వహిస్తోంది. బుధవారం విధులు ముగించుకుని ఇంటికి వచ్చింది. కాలువ సమీపంలో ఉన్న సొంత పొలం వద్ద పనులు చేసి తన తల్లి రమణమ్మతో కలిసి దుస్తులు ఉతికేందుకు కాలువ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు జారి కాలువలోని నీటిలో పడి ఊపిరాడక మృతిచెందారు. నీటిలో మృతదేహాలు తేలియాడడం చూసిన గ్రామస్థులు పోలీసులకు, గ్రామస్థులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థుల సహాయంతో మృతదేహాలను వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పులివెందుల ఆసుపత్రికి తరలించారు. శ్యామలాదేవి తండ్రి పదేళ్ల క్రితమే మరణించారు. అక్కకు వివాహం చేశారు. తమ్ముడు భువనేశ్వర్‌రెడ్డి ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శ్యామలాదేవికి కొద్దిరోజుల్లో వివాహం చేయాలని తల్లి ప్రయత్నాలు చేస్తుండగానే ప్రమాదశాత్తు నీటిలో పడి కానరాని లోకాలకు తల్లితో సహా వెళ్లడం గ్రామస్థులను కలచివేసింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లారీ కింద పడి మహిళ మృతి

IVలో

## మద్యం మత్తులో ఈత కొడుతూ వ్యక్తి మృతి

రాయచోటి, మార్చి 15ప్రభాతవార్త:



రాయచోటి-గాలివీడు రింగ్‌రోడ్ సమీపంలో గల మాండవ్యనదిలో ఈత కొడు తూ మద్యం మత్తులో అశోక్ (39) అను వ్యక్తి మృతి చెందాడు. బుధవారం మాండ వ్యనది సమీపంలో తన స్నే హితులతో మద్యం సేవించి నీటిలో దూకినట్లు స్నేహితులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. సే ్నహితుల సమాచారంతో సంఘటనా స్థలాన్ని చేరుకున్న పట్టణ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెండున్నర గంటల పాటు శ్రమించి అశోక్ మృతదేహం వెలికి తీశారు. మృతుడు పట్టణంలోని నాయబ్సా బ్ వీధికి చెందినవాడిగా గుర్తించారు. మృతు డికి భార్య, ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడ పాప సంతానం ఉన్నారు. అశోక్ మృతిపై పలు అనుమానాలు కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

## గృహ నిర్మాణంపై సమీక్ష

దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న పక్కా గృహాల నిర్మాణం పై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినందున గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయానికి ఇచ్చిన లక్ష్యాన్ని ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులు పూర్తి చేయాలన్నారు. ఇటీవల గృహాల బిల్లులు కూడా చెల్లించారని కావునా నిర్మాణాలు వేగం పెంచాలన్నారు. మౌలిక వసతులు కూడా కల్పించామని త్వరగా నిర్మించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు పనులు ప్రారంభం

దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామంలోని గరుగు వీధిలో బుధవారం రూ.7లక్షలతో సిమెంటు రోడ్డు పనులను గ్రామ సర్పంచి మంచాల రాజ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నీలాపురం గ్రామ సచివాలయా నికి రూ.20లక్షలు కేటాయించారని అందులో భాగంగా మూడిండ్లపల్లె గ్రామానికి రూ.7లక్షలు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కేటాయించడంతో ఈ పనులు మొదలు పెట్టామన్నారు. గరుగు వీధిలో ఎన్నో ఏళ్లుగా సిమెంటు రోడ్డు లేక ఇబ్బందులు పడుతుండడంతో ఈ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్‌కుమార్, సుబ్బలక్షుమ్మ, భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## నవ రత్నాల డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదం

వేంపల్లె, మార్చి 15, ప్రభాతవార్త :



వైకాపా ప్రభుత్వం గవర్నరు ప్రసంగం ద్వారా నవరత్నాల డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదం అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా పాలనలో నవరత్నాలు నకిలీ రత్నాలుగా, రంగురాళ్లుగా, గులక రాళ్లుగా మారాయని విరుచుకుపడ్డారు. రైతు భరోసా పథకం రైతు నిరాశ పథకమైందన్నారు. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ అయిందన్నారు. జగనన్న విద్యాదీవెన విద్యాశాపం అయిం దన్నారు. అమ్మఒడి నాన్నబుడ్డికి చాలడం లేదని విమర్శించారు. 25లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పి 25వేల ఇళ్లు కూడా కట్టించలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేశారన్నారు. ఇప్పటి కైనా నవరత్నాల డబ్బా కొట్టుకోవడం మానుకోవాలని తులసిరెడ్డి సూచించారు.

## లింగ వివక్ష వద్దు

వేంపల్లె, మార్చి 15, ప్రభాతవార్త :



సమాజంలో ఆడ, మగ ఇరువురినీ సమానంగా చూడాలని హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా బేగం అన్నారు. బుధవారం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజీవ్‌కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు టీబీ, బేటీబచావో, బేటీపఢావో, తదితర వాటి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచరు, ఆశావర్కరు పాల్గొన్నారు.

## హసన్ ఖాన్ వీధిలో దాహార్తిని తీరుస్తాం

వాల్మీకిపురం, మార్చి 15 ప్రభాతవార్త:



పట్టణంలోని హసన్‌ఖాన్ వీధిలో నెలకొన్న దాహార్తిని తీరుస్తామని సర్పంచి గంగులమ్మ ఉపసర్పంచి కేశవరెడ్డి అన్నారు. బుధవారం హజన్‌ఖాన్‌వీధిలో పూజలు నిర్వహించి బోరు డ్రిల్లింగ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ హసన్‌ఖాన్ వీధిలో కొంచెం నీటి సరఫరాలో ఆలస్యం అవుతుందని ఈసమస్యను దష్టిలో పెట్టుకుని పంచాయతీ నిధుల నుంచి కొత్త బోరును తవ్వి స్తున్నామని తద్వారా ఈ ప్రాంతంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు చింతల ఆనంద్‌రెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ భాస్కర్, రవి రాయుడు ఆరమడక వెంకటేస్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

నిమ్మనపల్లె, మార్చి 15 ప్రభాతవార్త :



మండలంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పరీక్షలు రాశారు. 176మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 167మంది పరీక్షలు హాజరయ్యారు. పరీక్షలకు చీఫ్‌గా రాధాక్రిష్ణ వ్యవహరించారు.

## పాముకాటుతో వృద్ధురాలికి తీవ్ర అస్వస్థత

మదనపల్లెక్రైం, మార్చి 15 ప్రభాతవార్త :

పాముకాటుతో ఓ వృధ్దురాలు తీవ్ర అస్వస్థలకు గురైంది. తంబళ్ళపల్లె మండలం ముద్దులదొడ్డి గ్రామానికి చెందిన రాజారెడ్డి భార్య భోజ్జమ్మ(60) బుధవారం పొలం వద్దకు భోజనం తీసుకెలుతుండగా దారిలో పాము కాటేసింది. దీంతో ఆమె తీవ్ర అస్వస్థలకు గురైంది. గమనించిన స్థానికులు బాధితురాలిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ప్రతి మూడో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం

పీలేరు, మార్చి 15ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆఫ్ పీలేరు ఆధ్వ ర్యంలో స్థానిక ప్రసాద్ ఆసుపత్రిలో ఈ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 1.00 గంట వరకు శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో నిపుణులైన 15 మంది వైద్య బందంతో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు అదే రోజున తిరుపతికి తీసుకెళ్ళి ఉచిత ప్రయాణ, భోజన వసతులతో ఆపరేషన్లు చేసి తిరిగి పీలేరులో వారిని చేర్చడం జరుగును పీలేరు పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ ప్రెసిడెంట్ సదాశివరెడ్డి తెలియజేశారు.

## ఉపాధిలో కూలీల సంఖ్యను పెంచాలి

దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త:



జాతీయ ఉపాధి హామీ పథకంలో వివిధ గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఉపాధి హామీ ఏపీవో రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో పనులు తగ్గిపోయాయని అందువల్ల గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించేందుకు కూలీల సంఖ్యను పెంచాలన్నారు అలాగే పని చేసే చోట కూలీల ఫొటోను తీసి యాప్‌లో నమోదు చేయాలన్నారు. మస్టర్లను సక్రమంగ రాయాలన్నారు. పంచాయతీల వారీగా కూలీల సంఖ్యపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఈసీ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరం

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన

రాజంపేట అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త



క్షయవ్యాధి పట్ల ప్రజలకు అవగాహన అవసరమని రాజంపేట టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన పేర్కొన్నారు. బుధవారం రాజంపేట మండలంలోని బోయనపల్లె, ఎంజి పురం, నాగిరెడ్డిపల్లె, నందలూరులోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్‌నెస్ సెంటర్లలో ప్రజలకు టిబి వ్యాధి గురించి వివరించారు. టిబి వ్యాధి లక్షలను వివరాలను వివరించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. వ్యాధి సోకితే బయటపడే లక్షణాలను వివరించారు. 2 వారాలకు మించి దగ్గు, జ్వరం, గల్ల రావడం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, సిహెచ్‌ఒ వెంకటనారాయణ, రాజమ్మ, సూపర్‌వైజర్‌లు రవి, శివరాం, హెల్త్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ భూములు పంపిణీ చేయాలి

ఓబులవారిపల్లె, మార్చి 15, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీలో ఉన్న శివాజీనగర్, తదితర అటవీ శివారుల్లోని గిరిజనులైన నిరుపేదలకు ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం నాయకులు జయరామయ్య అన్నారు. ఎంతో మంది మండలంలో పలు పంచాయతీల్లో నిరుపేదలు భూమి లేని వారు ఉన్నారని వారిని సంబంధిత అధికారులు గుర్తించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి భూములు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక నాయకులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



కడప కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త:

కడప హోటల్, ఫుడ్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం మానస ఇన్ హోటల్లో యాజమాన్యాలు కలిసి ఎన్నుకున్నాయి. అధ్యక్షులుగా రషీద్‌ఖాన్, గౌరవాధ్యక్షులుగా చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, షఫీ, సెక్రటరీగా నవీన్, జాయింట్ సెక్రటరీగా ఫరూక్, రెడ్డిబాబు, ట్రెజరర్ సంతోష్, జాయింట్ ట్రెజరర్ కిరణ్‌కుమార్, ఈసీ మెంబర్లుగా ఉదయ్‌స్వామి, రఘుమోహన్, షేక్ వలీ బాషా, సాయి గణేష్, కృష్ణారెడ్డి, కిరణ్ ఆరీఫ్, మస్తానయ్య నాయుడు, శ్రీధర్ స్వామి, తయ్యద్ అలీను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రషీద్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా నన్ను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కమిటీ సభ్యులకు సహకారంతో ముందు కెళ్తామన్నారు. ఏపీ హోటళ్ళ అసోసియేషన్ వారితో ఈ అసోసియేషన్ అనుసంధానమై ఉందని పేర్కొన్నారు. మూడు నెలలకోసారి సమావేశమై సమస్యల గురించి చర్చిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. వ్యాపార అభివృద్ధికి పరస్పర సహకారం ఉంటుందని పేర్కొన్నారు. నగరం అభివృద్ధి చెందిన తరుణంలో హోటల్స్ రాత్రి సమయాన్ని మరింత పెంచేలా అధికారులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎస్.నాగేశ్వర్‌రెడ్డి, కె.చిన్నప రెడ్డి, నాగసుబ్బారెడ్డి, మహమ్మద్ ఆజాం, షేక్ ఫరూక్, వివిధ హోటళ్ల యాజమాన్యాలు వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## 12 మంది మట్కా బీటర్లు అరెస్ట్

దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం 12 మంది మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.47600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు చిన్నసింగనపల్లె, మనేరాంపల్లె, గుడిపాడు, చింతకుంట తదితర గ్రామాలకు చెందిన వ్యక్తులు మట్కా ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి నగదు, మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిని త్వరలో మైదుకూరు కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 15, ప్రభాతవార్త



స్థానిక ప్రొద్దుటూరులోని అమ్మ నాన్న మథర్ థెరిస్సా వృధాశ్రమము నందు దేవరశెట్టి వెంకటమ్మా (73) అనే మహిళ జీవనం కొనసాగించేది. గత కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగా లేక 14 వ తేదీన అమె చనిపోగా అమ్మ నాన్న మథర్ థెరిస్సా వృధాశ్రమము నిర్వాహకుడు హైదాయత్ మేఐహెల్ప్యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావుకి ఫోన్ చేసి విషయం తెలుపగా వారు వెంటనే స్పందించి ప్రొద్దుటూరు లోని హిందూ స్వశాన వాటికలో సంప్రదాయం ప్రకారం అంతక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు,ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ కామనూరు శివసాయినాథ్,శుభాన్,సుబ్బయ్య, గౌస్, కానిస్టేబుల్ భాస్కర్ పాల్గొన్నారు.

## వాహనదారులను వెంటాడుతున్న కుక్కలు

కమలాపురం, మార్చి 15, ప్రభాతవార్త:



వింతజబ్బులతో కుప్పలు తెప్పలుగా పందులు చచ్చిపోతున్నా వరుస కథనాలు పత్రికలలో, సోషల్ మీడియాలో వస్తున్నా కనీసం ఆదిశగా చర్యలకు కూడా ఉపక్రమించని నగర పంచాయతీ అదికారులు. మరో పక్క వీధి కుక్కలు పుర వీధుల్లో స్వైర విహారం చేస్తూ స్కూలుకు వెళ్లే చిన్న పిల్లలను, విద్యార్థులను వాహనదారులను వెంటాడుతున్న దృశ్యాలు కోకొల్లలు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి రికార్డులు పరిశీలిస్తే గత నెల రోజులలో కుక్క కాటుతో ఎంత మంది బాధితులు వస్తున్నారో తెలుస్తుంది. నెలలో 10 నుంచి 15 మంది కుక్క కాటుకు గురైన బాధితులు కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా కూడా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్న నగర పంచాయతీ అధికారులు, పట్టణం పురవీధుల్లో ఎక్కడ చూసినా పందులు, కోతులు, కుక్కలు, విచ్చలవిడిగా తిరుగుతూ రోజు రోజుకు పెరుగుతున్నా, కాలనీల్లో సందుగొందుల్లో ఇళ్ల మధ్యలో, కాలువల్లో రోడ్లపై ఉన్న మురికి నీటిలో పందులు స్వైర విహారం చేస్తూ అనారోగ్యంతో చచ్చిపోతున్న పందులను పంచాయతీ సిబ్బంది రోజుకు సుమారు 30 నుంచి 40 పందుల మృతదేహాలను గుర్తిస్తూ తొలగిస్తున్నారు తప్ప వాటి నిర్మూలనకు చర్యలు లేవు. కనీసం జిల్లా అధికారులైనా స్పందిస్తారా? లేక మరో రాజంపేట లాంటి ఘటన జరిగే వరకు స్పందించరా..! వేచి చూడాల్సిందే.

## పతి బుధవారం పశువుల సంత



కమలాపురం, మార్చి 15, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణం అడ్డరోడ్డులో ఉన్న మార్కెట్ యార్డులో బుధవారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పవ్వుల సంత విజయవంతంగా ముగియగా అందులో భాగంగా పొట్టేల్లు, మేకలు, గొర్రెలు, కోళ్ల క్రయ విక్రయాలు జరిగాయి. ఇదే మాదిరి ప్రతి బుధవారం క్రమం తప్పకుండా ఈ అవకాశాన్ని రైతులు, వినియోగదారులు వినియోగించుకోవాలని మార్కెట్ యార్డు ఛైర్మన్ సి.పుల్లారెడ్డి తెలిపారు.

## 43వ రోజుకు యువగళం పాదయాత్ర

కడప వైద్యవిభాగం, మార్చి 15, ప్రభాతవార్త:



యువగళం పాదయాత్ర బుధవారా నికి 43వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో నారా లోకేష్‌తో బుధవారం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి సెల్ఫీ దిగినట్లు ఆయన తెలిపారు.

## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు మార్చి 14, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలను ఎండ గడుతూ యువ గళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నిర్వహిస్తున్న పాద యాత్రలో ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో కొనసాగుతున్న లోకేష్ పాదయాత్ర కు సంఘీభావంగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డితో కలిసి లోకేష్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, విజయవంతంగా 500 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నారని తెలిపారు. దారి పొడుగునా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివ రిస్తూ లోకేష్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

## జగన్ పాలనలో వేధింపులు, దాడులు, అవమానాలు

### – రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా



రాయచోటి, మార్చి 15ప్రభాతవార్త:

జగన్ పాలనలో ముస్లిం మైనార్టీలకు ఒరిగింది వేధింపులు, దాడులు, అవమానాలని దేశంలోఏ ముఖ్యమం త్రి చేయని అన్యాయం జగన్ మైనార్టీలకు చేశారని గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తుల్ని సొంత పార్టీ నేతలే ఆక్రమిస్తుంటే జగన్ చోద్యం చూస్తున్నారన్నారు. కడపలో చంద్రబాబు కట్టించిన హజ్‌హౌస్‌ని శుభ్రపరిచే తీరిక కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. కడప జిల్లాలో ఒక దర్గా భూమిని సబ్జల బంధువు సుబ్రమణ్యం స్వాహాచేస్తే అంజద్‌బాషా ఏం చేశాడని ప్రశ్నించారు. గుంటూరులో 2000 గజాల వక్ఫ్‌బోర్డు స్థలాన్ని తన అల్లుడికి ఇవ్వమంటున్న వైసిపి ఎమ్మెల్యే ముస్తఫాపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్, ఉపముఖ్యమంత్రి అంజద్‌బాషా తాడేపల్లి పా ్యలెజ్‌లో ముస్లిం మత పెద్దలతో జరిపిన ఉత్తుత్తి సమావేశంలో మైనార్టీలకు ఒరిగేదేమిలేదని, ముస్లింలకు చంద్ర బాబు మేలు, మంచితో పోలిస్తే జగన్ వారికి చేసింది శూన్యమన్నారు. జగన్ యావత్ మైనార్టీ వర్గాన్నే నాశనం చేయ డానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వనత్ నిసార్, అం గూర్ టోపీవలి బాషా, గన్‌మెన్ రాజు పాల్గొన్నారు.

## పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అదృశ్యం

కడప కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త:



పశుసంవర్ధకశాఖలో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న డా.అచ్చన్న ఈనెల 12 నుంచి కనిపించకుండా పోయారని ఆయన కుమారుడు క్లింటన్ పేర్కొన్నారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ 8 నెలలుగా పశుసంవర్ధక శాఖలో పని చేస్తున్న కొంత మంది సిబ్బందితో మా తండ్రికి శాఖాపరమైన సమస్యలు ఉన్నా యని తెలిపారు. దీంతో తీవ్ర మనస్తా పానికి గురైన నా తండ్రి ఎవరికి చెప్ప కుండా కనిపించకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖాధి కారుల దృష్టికి సమస్యను తీసు కెళ్లినా ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. పోలీసు అధికారులు తన తండ్రి ఆచూకీ తెలియజేయాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పీలేరు, మార్చి 15 ప్రభాతవార్త:



బుధవారం జరిగిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ల సమావేశంలో పలువురు జిల్లా , మండల కన్వీనర్లు మాట్లా డుతూ ప్రజలకి ప్రజా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచి పనుల గురించి తెలియపర్చాలని, ప్రతిపక్షాలు కొందరు అదేపనిగా కొన్ని విష యాల మీద అవగాహన చేసుకుని ఏదీ అపద్ధం ఏది నిజమో ప్రజలకు చేరేలా చేసి, నిందలు వేసి వారికి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీ నర్లు పోలి ప్రవీణ్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గ కన్వీనర్ రవికుమార్‌రెడ్డి, కోకన్వీనర్ యుగంధర్, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, చిరంజీవి, కిశోర్ కుమార్‌రెడ్డి, కలికిరి మండల కన్వీనర్ భాను ప్రకాష్, కోకన్వీనర్ సునీల్, శ్రవణ్ పాల్గొన్నారు.

## ఓటరుకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయండి

పీలేరు, మార్చి 15 ప్రభాతవార్త:



ఓటరుకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తిచేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకష్ణ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోలకు, పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి బూత్ లెవల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో ఇప్పటివరకు 59వేలు ఓటర్లు ఉన్నారని 72 శాతం అయిందనీ, ఈనెలాఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీటి కిరణ్, ఏఎస్ఓ రామ్మోహన్ పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

చంద్రగిరి భారతిW/o,చంద్రగిరి వెంకట సుబ్బయ్య, డో.నెం. 3/117, కమలకూరు (గ్రా॥పో॥) అట్లూరు మండలం, వైఎస్ఆర్ జిల్లా, ఎ.పి. నా యొక్క పాస్‌పోర్టు నెం. N0151732 కమలకూరు గ్రామం నుండి అట్లూరు మండలానికి పోతుండగా పోయినది. ఎవరికైన దొరికినచో ఈ సెల్ నెంబరుకు 9515649288 కు తెలియజేయగలరు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 15, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఇంటర్ తెలుగు పేపర్ ప్రశాంతంగా జరిగింది. మొదటి సంవత్సరం 113 మందికి గాను నలుగురు గైర్హాజరుకావడంతో 109 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ రామమోహన్‌రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని లక్కిరెడ్డిపల్లె సీఐ వరప్రసాద్, ఎస్సై వినోద్‌కుమార్‌లు పర్యవేక్షించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సిపియస్ రద్దుపై తమిళనాడు నిర్ణయం హర్షణీయం

ప్రొద్దుటూరుఅర్బన్, మార్చి 15, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలికాలంలో దేశ వ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలు ఉద్యోగుల డిమాండ్ మేరకు సీపీఎస్ రద్దుచేసి పాత పింఛను పథకాన్ని తిరిగి అమలు పరుస్తున్నాయని, తమిళనాడు కూడా అదే కోవకు చేరడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా సిపిఎస్ రద్దు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగులు పోరాటాలు చేస్తున్నారని కావున ప్రభుత్వం కూడా ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సిపిఎస్ రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఈ నెలలో ఉద్యోగులతో ఏర్పాటు చేయాలనుకున్న సమావేశంలో సిపిఎస్ రద్దును ప్రకటించి వారి సంక్షేమానికి బాటలు వేయాలని సూచించారు. సిపిఎస్ రద్దు చేస్తున్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్థికంగా మద్దతు తెలపాలని దేశవ్యాప్తంగా ఒకే పింఛను పథకం అదీ పాత పింఛను పథకమే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**BEFORE THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II AT HYDERABAD, TRIVENI COMPLEX, THIRD FLOOR, ABIDS**
**O.A. No. 573 OF 2022**

BETWEEN:
**The Karur Vysya Bank Ltd,** a Scheduled Bank Rep. by its Chief Manager Sri. N. Venkata Sesha Giridhar, The Karur Vysya Bank Ltd., Asset Recovery Branch, D.No.5-8-356 to 362, Third Floor, Chirag Ali Lane, Abids, Hyderabad. ...Plaintiff

AND

1. **M/s. Moon Star Fried Gram Mill,** Rep. by Sole Proprietor Smt. Korrapati Noorjahan, S-75/1, Prakash Nagar, Kottaralle Panchayat, Proddatur-516 360.
2. **Sri. K. Mahaboob Basha,** S/o K. Ahmed Hussain, 23-490, D.No. 23-201 to 567, Kompala Pullanna Street, Proddutur-516 360.

...Respondents

**NOTICE**

Please take notice that the above said Hon'ble Debt Recovery Tribunal has directed to issue notice to respondents herein to appear before the said Hon'ble Debt Recovery Tribunal in O.A. No. 573 of 2022.
Hence be present before the said Hon'ble Debt Recovery Tribunal on 24.03.2023 in person or through your Council by 10.30 A.M. without fail, otherwise the matter will be adjudicated in due process of Law. Hence this Notice.

(By Order of the Hon'ble Debt Recovery Tribunal)

**CH. T. SREERAMA MURTY**
**CH. SATHISH, Advocates**
**+91 91829 68593**

**BEFORE THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II AT HYDERABAD, TRIVENI COMPLEX, THIRD FLOOR, ABIDS**
**O.A. No. 535 OF 2022**

BETWEEN:
**The Karur Vysya Bank Ltd,** a Scheduled Bank Rep. by its Chief Manager Sri. N. Venkata Sesha Giridhar, The Karur Vysya Bank Ltd., Asset Recovery Branch, D.No.5-8-356 to 362, Third Floor, Chirag Ali Lane, Abids, Hyderabad. ...Plaintiff

AND

1. **M/s. Bharath Fried Gram Mill,** Rep. by its Proprietor Sri. Korrapati Jamal Bhasha No. 8-408H, JMD Ring Road, Gopavaram Panchayat, Proddatur-516 360.
2. **Sri. K. Mohammad Shafi,** Resident of 11-645, Mydukur Road, Proddutur-516 360.
3. **Sri. Indela Rami Reddy,** Resident of D.No.25/986, Vasantha peta Veedhi, Proddutur-516360.
4. **Vempelle Mugennagari Rama Mohan Reddy,** R/o. D.No. 11/250-B, Sankaraiah Gari Veedhi, Proddutur Town-516360, YSR Kadapa District.
5. **Sri. E. Prasanna Kumar Reddy,** Resident of 25/986, Vasantha peta Street, Proddutur Town, YSR Kadapa District.
6. **Immareddy Arun Kumar Reddy,** S/o. Sri. Tirupal Reddy, aged about 37 years, Resident of Plot No.18, Gopavaram Panchayat Near, St. Joseph School, Srinagar Colony, Pottipadu Road, Proddutur Town, YSR District.

...Respondents

**NOTICE**

Please take notice that the above said Hon'ble Debt Recovery Tribunal has directed to issue notice to respondents herein to appear before the said Hon'ble Debt Recovery Tribunal in O.A. No. 535 of 2022.
Hence be present before the said Hon'ble Debt Recovery Tribunal on 24.03.2023 in person or through your Council by 10.30 A.M. without fail, otherwise the matter will be adjudicated in due process of Law. Hence this Notice.

(By Order of the Hon'ble Debt Recovery Tribunal)

**CH. T. SREERAMA MURTY**
**CH. SATHISH, Advocates**
**+91 91829 68593**

## ఆస్థి పన్ను వసూళ్ళలో మదనపల్లె మున్సిపాలిటి టాప్

మదనపల్లె, మార్చి 15 ప్రభాతవార్త :




మున్సిపల్ ఆస్థిపన్నుల వసూళ్ళలో అన్నమయ్య జిల్లాలోనే మదనపల్లె మున్సి పాలిటి ముందుంజులో ఉంది. సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న మదనపల్లె పట్టణంలో 35వార్డుల్లోనూ 25325 అసెసిమెంటు ఉండగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.19.85కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.13.10కోట్లు వసూలు చేసి జిల్లాల్లోనే టాఫర్‌గా నిలిచింది. ఇంకా రూ.6.75కోట్లు వసూలు చేయాల్సి ఉంది. మార్చి ఆఖరులోపు ప్రభుత్వ లక్ష్యం మేరకు ఆస్థిపన్ను వసూలు చేస్తామని కమీషనర్ ప్రమీళ తెలిపారు. ఇక బి.కొత్తకోట మున్సిపాలిటిలో 6,946 అసిసెమెంట్లు గానూ, రూ. 2.58కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.45లక్షలు మాత్రమే వసూలు చేసి జిల్లాలో వెనుకబడి ఉన్నారు. రాయచోటి మున్సిపాలిటిలో 25,565 అసిసెమెంట్లుగానూ రూ.8.47కోట్లు ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.3.69కోట్లు వసూలు చేశారు. రాజంపేట మున్సి పాలిటిలో 10,859 అసిసెమెంట్లుగానూ రూ.2.80కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.1.85కోట్లు వసూలు చేశారు. ఆస్థి పన్ను వసూళ్ళకు కేవలం 15రోజులు మాత్రము గడువు ఉండడంతో మున్సి పల్ రెవెన్యూ అధికారులు టీములుగా ఏర్పడి ఆస్థిపన్ను వసూలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వంసిద్ధం

మదనపల్లె, మార్చి 15 ప్రభాతవార్త :



ప్రకాశం, నెల్లూరు, ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల నియో జక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఉమ్మ డి చిత్తూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరులోని ఆర్‌వీఎస్ కళాశాలలో గురువారం ఉదయం 8గంటలకు జరిగే కౌంటింగ్ ప్రక్రియ కొరకు 916మంది సిబ్బందిని నియామకం చేసినట్లు తెలి పారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగింద న్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ కొరకు 40టేబుల్స్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కౌంటింగ్ కు 14టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియలో 193మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 551మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 172మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొం టారన్నారు. గట్టి పోలీస్ బందోబస్తు మధ్య కౌంటింగ్ జరుగుతుందన్నారు.

## కాన్సీరామ్ 89వ జయంతి వేడుకలు

మదనపల్లె, మార్చి 15 ప్రభాతవార్త :



రాజకీయ శాస్త్రవేత్త కాన్సీరామ్ 89 వ జయంతి వేడుకలు బుధవారం వీసికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరి గాయి. బాస్ కార్యాలయం వద్ద ఆయన చిత్ర పటానికి బాస్, వీసికే నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ భార తీయుల మూల సంస్కృతిని పునర్జువీంపచేయడానికి మెజార్టీ ప్రజలైన బహు జనులు రాజ్యాధికారం చేపట్టాలన్నది అంబేద్కర కల అని ఆ కలను సాకారం చేసిన కాన్సీరామ్ అని కొనియాడారు. కాన్సీరామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వీసికే పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న మదన పల్లెలో రాజ్యాంగ రక్షణదేవి పేరుతో బిజెపి ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగు బాటు మహాసభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల మోహన్, రమణ, క్రాంతి, శ్రీనివాసులు, రవిశంకర్ పాల్గొన్నారు.

## ఆటో ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లెక్రైం, మార్చి 15 ప్రభాతవార్త :

ఆటో ఢీ కొన్న సంఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకు చెందిన వెంకటరమణ(55)కూలిపనులు చేస్తుం డేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం సొంత పనులపై ద్విచక్రవాహనంలో పట్టణంలోకి బయలుదేరాడు. దారిలో కదిరిరోడ్డులో వెనుక నుంచి వస్తున్న ఆటో ఢీ కొంది. ఈ ప్రమాదంలో వెంకటరమణ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

మదనపల్లెక్రైం, మార్చి 15 ప్రభాతవార్త :



మదనపల్లె మండలంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, క్రిష్ణారెడ్డి సిద్దార్థ, వెంకటరెడ్డి సిద్దార్థ, శ్రీచైతన్య, నారాయణ, మదనపల్లె జూనియర్ కళాశాల, భారతి, ఎస్‌వి.విశ్వహిత, ఏపి డబ్యుఆర్‌ఎస్ బాలికల జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశా రు. ఉదయం 8.30గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఇచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఏపిడబ్యుఆర్‌ఎస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల పరీక్షా కేంద్రాలలో కొంతమంది విద్యార్థులు తిక మక పడ్డారు. చాలా మంది విద్యార్థులు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాలకు విచ్చేశారు. సిబ్బంది హాల్‌టికెట్‌ల పరిశీలించి చంద్రకాలనీలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 482మంది విద్యార్థులు పరీక్షలకు ఏర్పాట్లు చేశారు. రెండు నోటీసుబోర్డులు ఉంచడంతో హాల్‌టికెట్లు నెంబర్లు చూసుకోవడానికి విద్యార్థులు ఇక్కట్లు పడ్డారు. దీంతో ప్రిన్సిపాల్ బాల క్రిష్ణమూర్తి గురువారం నుంచి నాలుగు బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి బందోబస్తు మధ్య పరీక్షా పత్రాలను కేంద్రాలకు తరలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 108 వాహా నాన్ని అందుబాటులో ఉంచారు. ప్రతి కేంద్రంలో ఇద్దరు ఆరోగ్య సిబ్బంది తో పాటు విద్యార్థులకు ఇబ్బంది లేకుడా శుద్దిచేసిన నీటిని అందుబాటులో ఉంచారు.

## బతుకుదెరువు కోసం రాష్ట్రాలు దాటారు

రామసముద్రం, మార్చి 15 ప్రభాతవార్త :



పూలమ్మ...పూలో...ప్లాస్టిక్ పూలో అంటూ చిన్నపిల్లలు ప్లాస్టిక్‌పూల బుట్ట లను నెత్తిన పెట్టుకొని అరుచూకొంటూ ఆపూలు అమ్ముడుపోయిన పూలల్లో వచ్చే ఇంతో అంతో డబ్బులతో జీవనం సాగిస్తున్న పిల్లలు...ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చిన్నపిల్లలు వారి బతుకుదెరువు కోసం రాష్ట్రాలుదాటి వచ్చారు. ఇక్కడ రంగులు పూలు, కాగితాలను అమ్ముతూ జీవనాన్ని పొందుతున్నారు. ఉత్తరప్రదేశ్ లోని వారనాసి జిల్లాలో నివాసం ఉంటున్న ఆర్పిసింగ్ కుటుంబీకులు గత కొద్ది రోజులుగా చిన్నపిల్లలతో కలిసి రంగుల పూలను అమ్ముతున్నారు. వీరు రామ సముద్రం బస్టాండు, చిన్న చిన్న గ్రామ పరిధిల్లో ప్రతి వీధి తిరుగుతూ వీటిని అమ్మాతూ కడుపు నింపుకొంటున్నారు. తలపైన మోయలేని పూలను బుట్టలో ఉంచి వీధి వీధి తిరుగుతున్న ఈ చిన్నారులు ప్రభాతవార్త కెమారాకు చిక్కారు.

## 17న వేలంపాటలు

కురబలకోట, మార్చి 15 ప్రభాతవార్త:

మండలంలోని అంగళ్ళు, కురబలకోట గ్రామ పంచాయితీలకు చెందిన వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ దిలీప్‌కుమార్ తెలిపారు. అంగళ్ళుగ్రామ పంచాయితీకిచెందిన గొర్రెల సంత, టమోటా మార్కెట్, వారపుసంతలో సులభ కాంప్లెక్స్‌లో వేలంపాటలు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కురబలకోట గ్రామ పంచాయతీకి చెందిన వారపుసంత బస్టాండు షాపింగ్‌రూమ్, జంతువధశాల వేలంపాటలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. వేలంపాటలు దారుల డిపాజిట్ చెల్లించి పాటలు పాడుకోవాలన్నారు.

## టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవాలి

### తహశీల్దార్ భీమేశ్వర్‌రావు

కురబలకోట, మార్చి 15 ప్రభాతవార్త :



టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసు కునేందుకు స్వచ్ఛందసంస్థలు, సమాజ సేవకులు, ప్రభుత్వ ఉద్యోగులు ముందు కు రావాలని కురబలకోట తహశీల్దార్ భీమేశ్వర్‌రావు కోరారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వైద్య సిబ్బంది, టిబి సూపర్‌వైజర్ ప్రభాకర్‌తో కలసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీఆల్దార్ మాట్లాడుతూ టిబి వ్యాధి గ్రస్తులకు సమతుల్యత గల ఆహారం మందులను ఆరునెలలుపాటు వారికి అందిస్తే టిబి వ్యాధి నుంచి కొలుకొంటారని ఆయనతెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టిబి వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు దత్తత కోసం మిత్ర ద్వారా తీసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కురబలకోట ఆర్ఐ సుగుణ ఓ వ్యాధిగ్రస్తున్ని ఆరునెలలు పాటు దత్తత తీసుకునేందుకు ముం దుకు వచ్చారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, వైద్యాధికారి శ్రీధర్, టిబి సూపర్‌వైజర్ ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి : కేసు నమోదు

ఓబులవారిపల్లె, మార్చి 15, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం జీవీ పురం పంచాయతీలోని చెం చువారిపల్లె గ్రామానికి చెందిన వెం కటయ్య అదే గ్రామానికి చెందిన కుమార్, రవి కుటుంబ సభ్యుల మధ్య ఇంటి స్థలం విషయమై గత కొద్ది రోజులుగా మనస్పర్థలుండేవి. అయితే పలుమార్లు పెద్దల సమక్షంలో ఇరువురి మధ్య మధ్యస్తం జరిగినట్లు తెలుస్తోంది. ఈ నేప థ్యంలో బుధవారం మధ్యాహ్నం సమయంలో ఇరువురి కుటుంబాల మధ్య మా టా మాటా పెరిగి వెంకటయ్య ఆయన తమ్ముడిపై కుమార్, రవి, మరో వ్యక్తి వారిపై దాడి చేయగా వెంకటయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో ఓబులవా రిపల్లె ఎస్పై శ్రీకాంత్‌రెడ్డికి తెలిపారు. ఆయన విచారించి కేసు నమోదు చేసి ఇకపై ఇలాంటి గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారన్నారు. పూర్తి వివరాలు తెలుసుకొని దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

## అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుమారునికి నియామక పత్రం

కడప క్రైం, మార్చి 15, ప్రభాతవార్త:

అనారోగ్యంతో మరణించిన వై.శ్రీనివాసులు (హెచ్‌జీ207) తనయుడు వై.వెంకటేష్‌కు కారుణ్య నియామకం కింద హోంగార్డుగా నియామక పత్రాన్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ బి.రమణయ్య, ఆర్ఎస్పై శ్రీనివాసులు, దివంగత హోంగార్డు సతీమణి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

వాల్మీకిపురం, మార్చి 15 ప్రభాతవార్తః



స్థానిక పీవీసీ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్స రం పరీక్షలు ప్రారంభమైయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 217 మందికి 198 మ ంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని కళాశాల పరీక్షల నిర్వ హణ అధికారి ఉమా అమరేశ్వరి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మార్చి 15 ప్రభాతవార్త :

కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ మహిళ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. కురబలకోట మండలం మట్లివారిపల్లె పంచాయితీ జబ్బావారిపల్లెకు చెందిన లక్ష్మయ్య భార్య సుజాత(33) కూలిపనులు చేస్తుండేది. ఈ నేపథ్యంలో కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన ఈమె బుదవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ట్రిపుల్ ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు రావడం హర్షణీయం

ప్రొద్దుటూరు అర్బర్, మార్చి 15, ప్రభాతవార్త



రాజమౌళి దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీ రామారావు,రామ్ చరణ్ నటించిన ట్రిబ్యులర్ చిత్రం లోని నాటు నాటు పాటకు ఒరిజిజినల్ సాంగ్ కేటగిరిలో ప్రపంచ ప్రఖ్యాత ఆస్కార్ అవార్డ్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గీత రచయిత చంద్రబోస్ కి, సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణికి, నృత్య దర్శకులు ప్రేమ్ రక్షిత్ కి, గాయకులు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజి అభినందనలు తెలుపుతూ, తెలుగుజాతి కీర్తిప్రతిష్టల్ని నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రపంచ వ్యాప్తంగా చాటితే, నేటితరం నందమూరి వారసుడు, యంగ్ టైగర్ ఎన్టీ రామారావు తెలుగుసినిమా ఖ్యాతి ఖండాంత రాలకు చాటడంలో ప్రముఖ పాత్ర వహించడం యావత్ తెలుగుజాతి గర్వించ దగ్గ విషయమని చిత్ర యూనిట్ సభ్యులందరికీ అభినందనలు తెలుపుతూ, దక్షిణ భారతదేశం నుండి ఉత్తమ డాక్యుమెంటరీ లఘుచిత్రంగా ది ఎలిఫెంట్ విస్పరర్స్ చిత్రం ఆస్కార్ అవార్డ్ అందుకోవడం శుభపరిణామమని, పట్టణ నందమూరి యువ సేవాసమితి అధ్యక్షులు గోమిదికం సుదర్శన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నందమూరి యువసేవా సమితి అధ్య క్షుడు గోమేధి కమ్ సుదర్శన్, సిబియన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్ల మెంటరీ బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్య సాయి సుబ్బరాజు, యస్టీసెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, కార్యదర్శి సి.సిద్ధయ్య, మడూరు మణి, యమ్వీ సురేష్, జి.జయచంద్ర, బి.రవీంద్రారెడ్డి, యమ్. మహేష్, ఊట్ల మల్లేష్, మహబూబ్ బాష పాల్గొన్నారు.

## కాన్షిరాం జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు మార్చి 15, ప్రభాతవార్త



బహుజన సమాజ్వాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షిరాం 29 వ జయంతి సందర్భంగా తులసి సేవా సం ఘం రాష్ట్ర అధ్యక్షులు, బి ఎస్ పి ప్రొద్దు టూరు మండలం అధ్యక్షులు ఆధ్వర్యం లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బీఎస్పీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు మాతాకుల నారాయణ మాట్లాడుతూ కాన్షి రాం ఏ ఉద్దేశంతో పార్టీని స్థాపించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు తులసి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెపూల తులసి మాట్లాడుతూ ప్రజ లకు సేవ చేయడంలోనే తనకు సంతోషం ఉందని మనిషిగా తనకంటూ ఇంకే ది లేదని భవిష్యత్తులో తన శక్తి మేరకు సేవలు అందిస్తారని ఆమె తెలి పారు. కార్యక్రమంలో వెంకట రామయ్య సుబ్బయ్య రాజు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నవదాన్యాల సాగు.. భూమాతకు మేలు

పెండ్లిమర్రి, మార్చి 15, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం నాగాయపల్లి గ్రామంలోని మండల వ్యవసాయాధికారి బ్లెస్సీ రైతులకు నవధాన్యాలు సాగుపై అవగాహనా సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వ్యవసాయ సిబ్బంది గంగాధర్‌రెడ్డి ఏఈవో భాను, వీహెచ్ఎ గంగిరెడ్డి మాస్టర్ ట్రైనర్ హారతి పీఆర్పీ, యూనిట్ ఇన్‌ఛార్జిలు, మండల్ యాంకర్ పుల్లయ్య, ఐసీ ఆర్పీలు రైతులు హాజరు కావడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేసే ప్రతి రైతు నవధాన్యాల సాగు చేయాలని సూచించారు. ఒక ఎకరాకు 13 కేజీలు విత్త నాలు చల్లుకోవాలని సర్పంచ్ నాగమల్లేష్, మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి తెలిపారు. నవధాన్యాలు సాగు చేయడం వలన భూమిలోని సూక్ష్మ జీవులు వృద్ది చెందుతా యని వ్యవసాయాధికారిని బ్లెస్సీ తెలిపారు. వేయబోయే పంటకు మంచి పోషకా లను అందించడంతో పాటు భూతాపాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు.

## ఎడ్యుకేషన్ ఎఫిషియన్సీ స్కాలర్‌షిప్ టెస్టులో హఫీజున్‌కు ప్రథమ స్థానం

పెండ్లిమర్రి, మార్చి 15, ప్రభాతవార్త:



జిల్లాకు చెందిన విద్యార్థినీ ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమానాలు అందు కోవడం అభినందనీయమని కలెక్టర్ వి.విజయ్‌రామరాజు ప్రశంసించారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి, రాష్ట్ర స్థాయిలో ఏడు, పది చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎఫిషియన్సీ స్కాలర్‌షిప్ టెస్టులో జిల్లా స్థాయిలో పదో తరగతి విభాగంలో పెండ్లిమర్రి మండలం నంది మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ హఫీజున్ మొదటి స్థానాన్ని పొందారు. రూ.8వేలు నగదు పురస్కారంతో పాటు మెమెంటో, సర్టిఫికెట్ అందివ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజు, సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ డా.ఎ.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర రీసోర్స్ పర్సన్ డా.గునిశెట్టి శ్రీనివాసులు, జిల్లా సైన్స్ ఆఫీసర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ కళావతి, ఉపాధ్యాయ బృందం, పలువురు గ్రామస్థులు హఫీజున్‌కు ప్రథమ స్థానం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## 18న వాహనాలు వేలం పాట

లక్కిరెడ్డిపల్లె, మార్చి 15, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ రకాల పట్టుబడ్డ వాహనా లను ఈనెల 18వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎస్పై వినోద్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల వారు ఈ వేలం పాటలో పాల్గొని వాహనాలను దక్కించుకో వచ్చన్నారు. గతంలో లైసెన్సు, ఇతర పత్రాలు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేశామని ఈ వాహనాలు సీఐ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బోధనేతర సిబ్బందిని నియమించాలి : ఒంటేరు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త

పాఠశాలల్లో రాత్రి కాపలాదారులను నియమించాలనుకునే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం వీటితో పాటు ప్రతీ పాఠశాలలకు బోధనేతర సిబ్బందిని కూడా నియమించాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ప్రతి పాఠశాలకు ఒక కాపలాదారు ఉండడం మంచిదే అని అయితే బోధనేతర సిబ్బంది ఉండడం అంతకన్నా అత్యవసరమని ఆయన చెప్పారు. పాఠశాలలో బోధనేతర సిబ్బంది లేకపోవడం వలన ఆ పనులను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులే నిర్వహిస్తున్నారని దీని కారణంగా విద్యాబోధనలో ఆటంకం కలుగుతోందన్నారు. ఒకవైపు విద్యాబోధన మరోవైపు బోధనేతరపనుల నిర్వహణ వలన వారిపై తీవ్ర ఒత్తిడి పడుతోందన్నారు. విద్యాశాఖలోని బోధనేతర సిబ్బంది రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా పాఠశాలలకు సర్దుబాటుచేయాలని, ఖాళీగా ఉన్న బోధనేతర పోస్టులకు నియామకాలు చేపట్టాలన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్లలో గర్భిణులకు శ్రీమంతం

కడప ఏడురోడ్లు, మార్చి 15, ప్రభాతవార్త:



నగరంలోని 33వ డివిజన్‌లోని బెల్లంమండి వీధి, కేసీ కెనాల్ కట్ట సచివా లయాల్లో డివిజన్లలోని గర్భిణీ మహిళ లకు శ్రీమంతం పిల్లలకు పౌష్టికాహారం కార్యక్రమం నిర్వహించినట్లు 33వ డివి జన్ ఇన్‌ఛార్జి గౌస్‌బాషా (చాక్లెట్) తెలి పారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అంగన్ వాడీ సెంటర్లలో పౌష్టికాహారం గర్భిణీలకు, పిల్లలకు అందిస్తున్న సందర్భంగా బుధవారం బెల్లంమండి వీధిలో కేసీ కెనాల్ కట్ట సచివాలయాల్లో చేపడుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సం పూర్ణ ఆరోగ్య పథకం ద్వారా అంగన్‌వాడీ సెంటర్లలో సంపూర్ణ ఆరోగ్యం కిట్స్ పాలు, గుడ్లు, ప్రొటీన్లు, ఎదుగుదల లేని పిల్లలకు సంబంధించి టాబ్లెట్లు అంద జేయడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్‌లోని గర్భిణీలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఉమెన్ ప్రొటెక్షన్ పిల్లతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 18వ తేదీ నుంచి దర్గా ఉరుసు ఉత్సవాలు

కడప ఏడురోడ్లు, మార్చి 15, ప్రభాతవార్త:



నగరంలోని రవీంద్ర నగర్‌లో వెలసిన చారిత్రా త్మకమైన ఆస్థాన-ఏ- షహ మీరియా దర్గాలోని హజరత్ ఖాజా సయ్యద్ షా అబ్దుల్ హక్ (ర.అ) (ఉరఫ్) షహమీర్ బాషా సాహెబ్ ఖిబ్లా (ర.అ) చిష్టివుల్ ఖాదిరి సాహెబ్ ఉరుసు ఉత్సవాలను ఈ నెల 18వ తేదీ నుంచి శనివారం రోజు సాయంత్రం అసర్ నమాజు తరువాత గంధం ఉత్సవాల కార్యక్రమం ఉంటుందని, అలాగే నాతియా మెహఫిల్ జరుగుతుందని అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఆస్థాన ఏ షహమీరియా పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా హుసేనీ బాషా షహమీరి సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేదీ సెమినార్ కార్యక్రమం వైస్‌హౌస్ ఫంక్షన్ హాలులో ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు ఉర్దూ యూనివర్శిటీ మాజీ వైస్‌చాన్సలర్ మౌలానా రాహి ఫిదాయి ప్రొఫెసర్ ముజఫర్ షహమీరి హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఫజులుల్లా ముక్రం, తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సత్తార్ సాహిర్, ప్రొఫెసర్ నిస్సార్ అహ్మద్ పాల్గొంటున్నారని తెలిపారు. కావునా భక్తాదులు, ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

## రైలులో నుంచి కిందపడి వ్యక్తి మృతి

కమలాపురం, మార్చి 15, ప్రభాతవార్త:



కడప జిల్లా, కమలాపురం మండలం సి.గోపులాపురం సమీపంలో వేగంగా వెళ్తున్న రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారీ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు మృతి చెందిన వ్యక్తి చత్తీస్‌గడ్‌కు చెందిన మన్రాజ్‌సింగ్‌గా తెలిపారు. మృతుని వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి

కడప కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త:



తమ ఇంటి స్థలాలను అక్రమదారుల నుంచి తిరిగి ఇప్పించి మాకు తగు న్యా యం చేయాలని అనిమెల వీర గోవిందు జిల్లా అధికారులను వేడు కున్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టరుకు వినతిపత్రం అందించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ నగరంలోని 2001లో తారక రామారావు నగర్‌లో ప్లాట్ నెంబర్లు 41, 41లో సెంటు చొప్పున రెండు ప్లాట్లు నా అర్ధాంగి, మా చెల్లికి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. స్థలానికి సంబంధించిన డాకుమెంట్లు ఉన్నాయని వెల్లడించారు. అప్పట్లోనే ఇంటి నిర్మా ణానికి బేస్‌మట్టం వరకు నిర్మించామన్నారు. కొంత మంది అన్యాయంగా తన ఇంటి స్థలాలను కాజేశారని వీర గోవిందు బాధను వ్యక్తం చేశారు. మా స్థలంలో మేము నిర్మించిన బేస్‌మట్టంపైన ఏకంగా గోడలు నిర్మించి రేకులు కూడా వేశారని తెలిపారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని తగు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు. కార్యక్రమంలో అనిమల రవికుమార్ పాల్గొన్నారు.

## 16న దర్గా ఉరుసు ఉత్సవాలు

వాల్మీకిపురం, మార్చి 15 ప్రభాతవార్తః



స్థానిక ప్రాచీన సయ్యద్ ఖాజాపీర్ మస్తాన్ వల్లి దర్గా ఉరుసు ఉత్సవాలు ఈనెల 16 నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయని దర్గా ఉత్సవ కమిటీ బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 16న గంధం, ముషాయిరా కార్యక్రమాల నిర్వహణలో అంగరంగం వైభవంగా ఉరుసు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 17వ తేదీ శుక్రవారం ఉరుసు, ఖవాలి, కార్యక్రమాలు జరుగుతాయి. 18వ తేదీ శనివారం తహలీల్ ఫతేహా కార్యక్రమాలతో ఉరుసు ఉత్సవాలు ముగియ నున్నా యని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప దర్గా పీఠాధిపతి పాల్గొం టారన్నారు. హిందూ- ముస్లీం అనే తేడా లేకుండా ప్రజలంతా సోదర భావంతో ఈఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా కమిటీ తెలిపింది.

# టెక్‌ఫెస్ట్‌తో జ్ఞాన సముపార్జన

**– జేఎన్‌టీయూలో ప్రారంభమైన టెక్‌ఫెస్ట్ 2కే23**

**పులివెందుల, మార్చి 15, ప్రభాతవార్త :**




టెక్‌ఫెస్ట్‌తో జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని జేఎన్‌టీయూ ఉప కులపతి ప్రొఫెసర్ జి.రంగజనార్ధన్ పేర్కొన్నారు. పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం టెక్‌ఫెస్ట్ 2కే23 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మూడురోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ రంగజనార్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సాంకేతిక రంగంలో సృజనాత్మకతతో, పోటీతత్వంతో ప్రతి విద్యార్థి రాణించాలని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర మాట్లాడుతూ ఈ టెక్‌ఫెస్ట్‌లో జరిగే కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అన్ని విభాగాలలో వర్క్‌షాపులు, టెక్నికల్ ఈవెంట్స్, స్పాట్ ఈవెంట్స్, పేపర్ ప్రజెంటేషన్స్, పలు కార్యక్రమాలు నిర్వహించారు. సీఎస్ఈ విభాగం నందు ఐఓటీ కిట్, రక్తదాన యాప్‌ను ప్రొఫెసర్ జి.రంగజనార్ధన్ ఆవిష్కరించారు. ఎలక్ట్రికల్ విభాగంలో ఫాంటమ్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాలేజి వైస్‌ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి,విభాగాల అధిపతులు హాజరయ్యారు.

# ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సృష్టిస్తే చర్యలు

**– ఫూట్ పాత్ వరకు ఆక్రమణలు ఉపేక్షించం**

**– రెవెన్యూ, పోలీసు శాఖ హెచ్చరికలు జారీ**

**గాలివీడు, మార్చి 15ప్రభాతవార్త:**



మండల కేంద్రం టౌన్ పరిధిలో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ దైవాదీనం, ఎంపిడివో శేఖర్ నాయక్, ఎస్ఐ వెంకట శివకుమార్ వాహనదారులకు హెచ్చరించారు. బుధవారం వారు గాలివీడు గేటు నుండి బస్టాండ్ వరకు ప్రధాన రహదారిపై సంచరిస్తూ ట్రాఫిక్ సమస్యపై ఆరా తీశారు. మరీ ముఖ్యంగా ఫూట్‌పాత్ వరకు ఆక్రమించి మెటికలు నిర్మించడం, దుకాణ సామాగ్రి ఉంచడం వంటి చర్యలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకు నాలుగు వరసల రహదారి అయినప్పటికీ ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో తీవ్రంగా పరిగణించిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం శనివారంలోపు ఫూట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించాలని సూచించారు. లేనియెడల కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి 9 కేంద్రీయ విద్యాలయాల ప్రతిపాదన

**రాయచోటి, మార్చి 15ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్‌కు 9 కేంద్రీయ విద్యాలయాల కొరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. అన్నమయ్య అనకాపల్లి, గుంటూరు, కృష్ణా, వేలూరు, చిత్తూరు, శ్రీసత్యసాయి జిల్లాలలో కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయాలని ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని కేంద్రం ఆమోదించనున్నట్లు తెలిసింది.

# సిఎం జగన్ రాజీనామా చేయాలి

**డాక్టర్ ఎన్.తులసిరెడ్డి**

**రాజంపేట అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త**



సొంత చిన్నాన్న వివేకానందరెడ్డికి రక్షణ కల్పించలేని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఎలా కాపాడుతారని పిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గస్థాయి పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురైతే కేసును ఛేదించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనానికి ఇది నిదర్శనమన్నారు. బాబాయ్ కూతురికి రక్షణ కల్పించకపోగా జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే దారుణంగా కనిపిస్తున్నాయన్నారు. సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి విఫలమయ్యారని, అందుకే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమకు బిజెపి, వైసిపి, టిడిపిలు దోహదం చేశాయని విమర్శించారు. రాష్ట్రానికి వైసిపి, టిడిపిలు రాహు కేతువులుగా మారారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందన్నారు. మరమ్మతులకు కూడ నిధులు విడుదల చేయకపోవడం వల్లే వరదల్లో ఎర్త్ డ్యామ్ కొట్టుకుపోయేందుకు కారణమన్నారు. వరదల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కనీసం కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. సమావేశంలో పార్టీ నాయకులు పూల భాస్కర్, నజీర్‌అహ్మద్, అత్తింజేరి శ్రీనాథ్ పాల్గొన్నారు.

# మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే అన్నింటా రాణిస్తారు

**బిజెపి అసెంబ్లి ఇన్‌చార్జి రమేష్‌నాయుడు**

**రాజంపేట అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త**



మహిళలకు సమాజంలో సమాన అవకాశాలు కల్పిస్తే అన్నిరంగాల్లో రాణిస్తారని బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సుష్మాస్వరాజ్ సేవారత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని బిజెపి నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రిహనబాను, నర్సులు పి.నిరజ, ఎస్.జయకుమార్‌లను సుభద్ర, మహిళా నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పట్టుపోగుల ఆదినారాయణ, మహిళామోర్చ నేతలు ఎస్.రామలక్ష్మమ్మ, ఎన్.రాజేశ్వరి, ఎం.గంగాదేవి, జె.లక్ష్మీదేవి, ఎస్.మస్తాని, డి.నాగమణి, జికె నాగరాజు, టి.హరిప్రసాద్, పి.సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో బావాబామ్మర్దుల మధ్య ఘర్షణ

**– 8 మందికి గాయాలు**

**జమ్మలమడుగు, మార్చి 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అంబవరం గ్రామంలో సాయంత్రం బావాబామ్మర్దుల మధ్య జరిగిన ఘర్షణలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో కొత్తగా బంకు ఏర్పాటు విషయంలో బావాబామ్మర్దుల మధ్య గొడవ తలెత్తింది. దీని కారణంగా ఇరువురికి చెందిన వర్గీయులు 8 మందికి గాయాలు కాగా పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రైవేటు కళాశాలల్లో జోరుగా మాస్ కాపీయింగ్

**పట్టించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు**

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 15 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలో గరువారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల్లో జోరుగా మాస్ కాపియింగ్ జరుగుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు బోరున విలపించారు. ముఖ్యంగా సాయిక్రిష్ణ, స్టేట్‌బ్యాంకు ఎదురుగా ఉన్న కళాశాలల్లో లోపాయకారి ఒప్పందంతో సంబంధిత ఇన్విజిలేటర్లను అదుపులో ఉంచుకొని మాస్‌కాపీయింగ్ నిర్వహిస్తున్నారని మండలంలో జోరుగా ప్రచారం సాగుతోంది. కొంతమంది పరీక్షలు అయిపోయిన మరుక్షణమే ప్రైవేటు కళాశాల యాజమాన్యం భారీఎత్తున డిన్నర్లను కూడా ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు, ప్రైవేటు కళాశాల యజమానులపై చర్యలు తీసుకోవాలని తదితరులు కోరుతున్నారు.

# లారీ కింద పడి మహిళ మృతి

**మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**ఆరా తీస్తున్న పోలీసులు**

**బద్వేలు, మార్చి 15 ప్రభాతవార్త :**



పట్టణంలోని ఐలమ్మ కాలనీకి చెందిన లక్ష్మీ అనే మహిళ బుధవారం నెల్లూరు రోడ్‌లోని ఇండియన్ పెట్రోల్ బంకు సమీపంలో లారీ కింద పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు... ఐలమ్మ కాలనీకి చెందిన లక్ష్మీ అనే మహిళకు బాబు అనే వ్యక్తికి వివాహమైంది. బాబు అనే వ్యక్తికి రెండు వివాహాలు జరిగాయి. వీరిరువురి మధ్య కొన్ని సమస్యలు తలెత్తినప్పటికీ పెద్దల సమక్షంలో ఒప్పందాలు చేసి సంసారం సాఫీగా సాగేలా చేశారు. బాబు కూలీ పని చేసుకొని జీవనం సాగిస్తుం దగా లక్ష్మీ పట్టణంలోని ఒక బట్టల దుకాణంలో పని చేస్తుంది. బుధవారం పని ముగించుకొని లక్ష్మీ నెల్లూరు రోడ్‌లోని తన తండ్రి పనిచేస్తున్న టీ బంకు వద్దకు వెళుతుండగా ఎవరో ఒక వ్యక్తి ఏడిపిస్తున్నాడని భర్త బాబుకు లక్ష్మీ ఫోన్ చేసి చెప్పినట్లు బాబు పోలీసులకు తెలిపాడు. అంతలోనే భర్త బాకరాపేట నుండి పట్టణంలోకి వచ్చే లోపలే లారీ కింద పడి చనిపోయినట్లు పోలీసులు తెలిపారని బాబు పేర్కొన్నాడు. లక్ష్మీ తండ్రి మాత్రం నా కుమార్తెను బాబునే లారీ కింద తోసి చంపాడని చెబుతున్నాడు. అయితే పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నట్లు సమాచారం. మొదట బట్టల షాపు నుండి లక్ష్మీ ఎక్కడికి వెళ్ళింది, తాను వెళ్ళిన మార్గంలో సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే దానిపై ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా లక్ష్మీ పక్కన భర్త ఉన్నాడా? లేక వేరే వ్యక్తి ఉన్నాడా? అనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకట రమణలు సంఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలం వద్దకు చేరుకొని పరిశీలించగా లక్ష్మీ తల భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో తండ్రి తీవ్ర రోదనకు గురయ్యాడు. వెంటనే ట్రాఫిక్ జామ్ కావడంతో మృతదేహాన్ని బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో భోజనాలతో విద్యార్థుల అవస్థలు

**బ్రహ్మంగారి మఠం, మార్చి 15 ప్రభాతవార్త :**



మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, ఎవరికీ బయట చెప్పలేక పోతూ నానా అవస్థలు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో వారం రోజుల నుండి భోజనం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తేవడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు పత్రికా విలేకరులతో కలిసి పరిశీలించడం జరిగినది. భోజనాలపై కస్తూర్బా గాంధీ ఎస్ఓను అడగగా 1వ తేదీ నుండి రేషన్ బియ్యం సరిగా రావడం లేదని, అందు వల్లనే భోజనం ఇలా జరుగుతుందని ఎస్ఓ తెలియజేయడం బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజనం ముద్దలు ముద్దలుగా ఉందని, అలాగే పాఠశాలలో 320 మంది విద్యార్థులు ఉండగా 120 గుడ్లు మాత్రమే ఉడికించారని, మిగతా వారికి గుడ్లు ఎలా అని ప్రశ్నించడంతో విద్యార్థులు తినడం లేదని, అందు వలన మేము పెట్టడం లేదని ఎస్ఓ అన్నారు. ఇలా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నాణ్యమైన భోజనాలు, గుడ్లు, చిక్కీలు వగైరాలు సరఫరా చేస్తుంటే ఇబ్బందులకు గురిచేస్తూ నాణ్యమైన భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఇలా పాఠశాలలపైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కలివెల రాజశేఖర్ పాల్గొన్నారు.

# నేడు ఒంటిమిట్టలో గంగమ్మ తల్లి జాతర

**ఒంటిమిట్ట మార్చి 15 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఒంటిమిట్టలోగురువారం గంగమ్మతల్లి జాతర నిర్వహిస్తున్నరు. ప్రతి ఏడాది ఒంటమిట్టలోఉగాది ముందు వారంలో గంగమ్మతల్లి జాతర నిర్వహిస్తారు. ఆలాగే ఈ ఏడాది కూడా ఈనెల 16వతేదీన గంగమ్మ తల్లి జాతర నిర్వహిస్తున్నరు. ఒంటిమిట్టలోని బురుజు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుడి లో అమ్మవారిని నిలిపి జాతర నిర్వహిస్తారు. జాతర సందర్భంగా గ్రామాన్ని విద్యుత్ దీపాలతో ఆలంకించారు. వివిద దేవతల విద్యుత్ కటౌట్లనుఏర్పాటు చేశారు. లక్ష్మిదేవి, వెంకటేశ్వరస్వామి, నరసింహాస్వామిలతో కూడిన విద్యుత కటౌట్‌లను ఏర్పాటు చేశారు. ఆలాగే బుధవారం రాత్రి చెక్క భజన లు నిర్వహించారు. గురువారం రాత్రి ఆసాదు కథ వుంటుందని నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు మామిళ్ళ కృష్ణయ్య,ఉగ్గురారపు వెంకటరమణ తెలిపారు.మొదటి బహుమతి 40వేలు, ఈ బహుమతిని గంగమ్మ జాతర నిర్వహకులు,రెండవబహుమతిని 35వేలుమామిళ్ళ బాబు,మూడవ బహుమతిని 30వేలు పసుపులేటి మల్లికార్జున, పసుపులేటి కృష్ణ,నాలుగో బహుమతిని మెదగల పెంచలయ్య 20వేలు,ఐదవ బహుమతిని 10వేలు ఉగ్గురారపువెంకటరమణ,ఆరో బహుమతిని 5వేలుమాడా శ్రీను ఆందజేస్తారన్నారు. ఆలాగేమధ్యాహ్నం భక్తులకు ,రైతులకు మెదుగల నాగరాజు అన్నదాన కార్య క్రమ ం ఏర్పటు చేశారు.

# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**రామాపురం, మార్చి 15ప్రభాతవార్త:**

మండల కేంద్ర పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ద్వితీయ శ్రేణి పరీక్ష బుధవారం ప్రశా ంతంగా ముగిసింది. జరిగిన మొదటి ఇంటర్ సంవత్సరం పబ్లిక్ పరీక్షలో 211 మందిగాను 12 మంది గైర్హాజర్‌కాగా 198 మంది పరీక్షకు హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చీఫ్ శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 3 గంటల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షా కేంద్రానికి మోడల్ స్కూల్, ఎపి గురుకుల కస్తూరిభా బాలికలు, లక్కిరెడ్డిపల్లె జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు ఈసెంటర్‌లో పరీక్షలు రాస్తున్నట్లు ఆమె తెలిపారు.

# కుక్కదాడిలో గాయపడిన ధనుష్ కుటుంబానికి మున్సిపల్ ఛైర్మన్ పోలా ఆర్థికసాయం

**రాజంపేట అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణంలో మంగళవారం కుక్కదాడిలో తీవ్రంగా గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతున్న విద్యార్థి ధనుష్ యోగ క్షేమాలను మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి తెలుసుకున్నారు. తిరుపతి ఆసుపత్రికి వెళ్లి ధనుష్ ఆరోగ్య పరీక్షలను వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. ధనుష్ నానమ్మను పరామర్శించారు. ధనుష్ వైద్యం కోసం ఎంత ఖర్చు అయినా తానే సొంతంగా అందిస్తానని హామీ ఇచ్చారు. 2 రోజుల్లో వైద్యానికి అయిన ఖర్చును పోలా చెల్లించారు. ధనుష్‌కు ఏమి కాదని, మంచి వైద్యాన్ని అందిస్తామని పోలా హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎస్.జనార్ధన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ రవి, కౌన్సిలర్‌లు సూరి, న్యామతుల్లా, డీలర్ సుబ్బరామిరెడ్డి ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

**పోరుమామిళ్ళ రూరల్, మార్చి 15ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర, ఆర్థిశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ అధ్యక్షతన, కామర్స్ అధ్యాపకులు శ్రీనివాసులు పర్యవేక్షణలో బుధవారం అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ పాత్రికేయులు పి. గురివిరెడ్డి పాల్గొని విద్యార్థులకు వినియోగదారులకు హక్కుల గురించి అవగాహన కల్పించయారు. విదా ్యర్థులు వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలను తె లుసుకొని పదిమందికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సులోచన, గుర్రమ్మ, యంబడి ఈశ ్వరయ్య, నరసింహారెడ్డి, రవిచం ద్ర, చైతన్య, అధ్యాపకులు, అధాపకేతర సిబ్బంది, విద్యార్థులు

# కోర్టు నూతన భవన నిర్మాణం చేయండి

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు**

**నందలూరు, మార్చి 15 ప్రభాతవార్త**



నందలూరులో ఉన్న ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నూతన భవన నిర్మాణం పనులు చేపట్టాలని నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అమరావతి నందు హైకోర్టు జడ్జి, కడప జిల్లా పోర్టుఫోలియో జడ్జి ఎన్.జయసూర్యని, హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ రిజిస్టార్ గిరిధర్‌ని కోరడం జరిగిందని ఉమ్మడి కడప జిల్లా నందలూరు మండల బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు తెలిపారు. బ్రిటీష్ కాలంలో ఏర్పాటు చేసిన నందలూరు కోర్టు నందు అదే పాత భవనాల్లో కోర్టు కార్యకలాపాలు సాగిస్తూ వస్తున్నామని కరోనాకు ముందు ఈ కోర్టుకు నూతన భవనాలు ఏర్పాటుకు అనుమతులు వచ్చినప్పటికీ కరోనా సమయంలో పనులు సాగలేదని దయ ఉంచి ఈ యేడాదైనా నూతన భవనాల ఏర్పాటుకు సహకరించాలని హైకోర్టు జడ్జి, రిజిస్ట్రార్లను కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన హైకోర్టు జడ్జి, అడ్మినిస్ట్రేటివ్ రిజిస్ట్రార్ గారు వీలైనంత త్వరలో భవన నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ సెక్రటరి గొబ్బిళ్ల సుబ్బరామయ్య, జాయింట్ సెక్రటరి నాయనపల్లి అనుదీప్ జయసింహ, సీనియర్ అడ్వకేట్ చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వ్యక్తిగత సహాయకుడిపై విమర్శలు సరికాదు

**పులివెందుల రూరల్, మార్చి 15, ప్రభాతవార్త :**



పార్టీకి సంబంధం లేని విషయాలను ఎన్నికలలోకి లాగి లబ్ధి పొందాలనుకోవడం ఎమ్మెల్సీ బీటెక్ రవి అవివేకం అని, ఏ పాపం తెలియని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఆయన వ్యక్తిగత సహాయకుడు రాఘవరెడ్డిని టార్గెట్ చేస్తూ బీటెక్ రవి చర్యలు సరికాదని లింగాల మండల వైకాపా నాయకులు బీటెక్ రవి వ్యవహారంపై ధ్వజమెత్తారు. బుధవారం పులివెందులలోని వైఎస్ఆర్ ఆడిటోరియం నందు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా లింగాల మండలంలో జరిగిన చర్యలకు సంబంధించి బీటెక్ రవి చేసిన ఆరోపణలను వారు ఖండిస్తూ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగాల పోలింగ్ బూత్ వద్ద గొడవలు సృష్టించి పోలింగ్ బూత్‌లోకి చొరబడేందుకు బీటెక్ రవి అనుచరులు ప్రయత్నించగా అక్కడ ఉన్న ఓటర్ల తిరుగుబాటులో ఆయన ఒకింత అసహనం, రౌడీయిజం చేసేందుకు ప్రయత్నించింది అక్షరాలా బీటెక్ రవి అనుచరుల వర్గమే అని, దానికి సీసీ ఫుటేజ్‌లను బయటకు తీస్తే నిజానిజాలు వెల్లడవుతాయన్నారు. చేసేదంతా చేసి చివరకు ప్రజల సానుభూతి పొందేందుకు ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డికి జరిగిన సంఘటనను ఆపాదించడం సరికాదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమేష్‌రెడ్డి, వెలిదండ్ల సర్పంచి మహేష్, బోనాల సర్పంచి రాధా, కామసముద్రం సర్పంచి ముకుంద, చిన్నకుడాల సర్పంచి నాగేందర్‌రెడ్డి, అంబకపల్లె సర్పంచి నవీన, మురారిచింతల సర్పంచి షాహిరా, ఎంపీటీసీ కల్యాణి, మండల యువజన నాయకుడు మనోహర్‌రెడ్డి, పెద్దకుడాల అనీల్‌కుమార్‌రెడ్డి, పార్లమెంటరీ జాయింట్ సెక్రెటరీ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచి గంగిరెడ్డి, లక్ష్మీదేవి, భవాణి, జగన్‌మోహన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాబురెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కీర్తి అవార్డు-2023కు పొందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్

**పోరుమామిళ్ళ రూరల్, మార్చి 15ప్రభాతవార్త:**



ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో కడప జిల్లా బద్వేల్ ప్రభుత్వాస్పత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ ఐఏహెచ్వి, ఆర్ట ఆఫ లివింగ్ ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రభుత్వాస్ప త్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటం స 8 లక్షల పైగా విలువ చేసేటివి ఎమ్మెల్యే అన్నా వె ంకట రాంబాబు చేతిల మీదుగా అందించారు. బద్వేల్, గిద్దలూరు తాలుకాల్లో ఉండే పత్రిక విలేకరులు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా వారికి కరోనా సమయంలో ఇమ్యూనిటీ పెరగడానికి దాదాపు 80,000పైగా బ్యాక్ టు ద రూట్ స వీరబల్లి సుధాకర్ ఆర్థిక సహకారంతో ఆయుర్వేద మాత్రలు పంపిణీ చే యడం జరిగింది. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన ఫౌండేషన్ వారు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ కీర్తి అవార్డు-2023కు ఎంపిక చేసిన మనం ఫౌండేషన్ ఛైర్మెన్ చక్రవర్తికి బి.ఎస్. నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు పొందినందులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడవాలని గిద్దలూరు, బద్వేలు తాలుక ప్రజలు

# టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే చింతల**

**పీలేరు, మార్చి 15 ప్రభాతవార్తః**



నియోకవర్గ కేంద్రమైన పీలేరులో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పీలేరు, మదనపల్లె, తంభళ్లపల్లెలో నియోజక వర్గాలలో టమోటా రైతులు ఎక్కువగా ఉండటంతో ఒక్కోసారి ధరలు పడిపోవడంతో నష్టపోవడం జరుగుతుందన్నారు. టమోటా రైతు ధరలకు గిట్టు బాటు కల్పిం చడంతో పాటు టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. వరి ఎక్కువగా పండిస్తున్నారు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు, నూనెగింజల సాగు ప్రోత్స హించాలన్నారు. పీలేరు నియోజక వర్గంలో ఉన్న వివిధ రకాల సమస్యలపై ఇప్పటి వరకు పరిష్కరించిన అభివద్ధి కార్యక్రమాలపై గలమెత్తారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లా డుతూ పీలేరు నియోజకవర్గంలో ఇప్పటికే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రజల కోసం అనేక కార్యక్రమాలపై దృష్టి పెట్టి పలు సమస్యలను పరిష్కరిం చామని రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పీలేరు నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిం చడమే కాకుండా జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్‌రెడ్డి పీలేరు నియోజకవర్గంలో పేదలకోసం జగనన్న పథకంలో వేల సంఖ్యలో ఇళ్ల మంజూరు చేయడమే కాకుండా వాటి పురోగతిని ఎప్పటిక ప్పుడు తెలుసుకుని కార్యనిర్వహణపై కావలసిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని నియోజకవర్గంలో ఇంకా తాగు-సాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీలో కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో శక్తిగా ఎదగాలి

**– తహసీల్దార్ పీర్‌మున్నీ**

**ఓబులవారిపల్లె, మార్చి 15, ప్రభాతవార్త:**



నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో మహిళా శక్తిగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహసీల్దార్ పీర్‌మున్నీ సూచించారు. బుధవారం మండల పరిధిలోని ముక్కవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సమావేశానికి ఆమెను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో విద్య లేక మహిళలు వంట గదికే పరిమితమయ్యేవారని మహానుభావుడు స్త్రీల పక్షపాతి డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మహిళలకు సర్వహక్కులు కల్పించి విద్యను అభ్యసించేలా ప్రత్యేక చట్టాలు తేవడంతో నేడు ఆయన చలువతో భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లో వారి వారి ప్రత్యేక స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు మహిళా శక్తిగా నేటి సమాజంలో మహిళలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. అనంతరం మహిళలకు కల్పించిన చట్టాలు ప్రసూతి సెలవులు, 8 గంటల పని దినాలు తదితర విషయాలను వివరించారు. నేటి మహిళలకు ఆదర్శ ప్రాయంగా తహసీల్దార్ పీర్‌మున్నీని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్యసిబ్బంది ఘనంగా ఆమెను సన్మానించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అన్ని విధాలా పీహెచ్‌సీ రోగులకు సేవలందిస్తూ ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిదే విజయం

**పంతగాని, సునీల్‌లు జోష్యం**

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 15 ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సి అభ్యర్థులు విజయవంతంగా గెలిచే సూచనలు మెండుగా ఉన్నాయని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు బొక్కసం సునీల్‌లు అన్నారు. ఉరువారం పంతగాని నరసింహప్రసాద్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు, ఉద్యోగులు విసిగిపోయారని, అదేకోవలో తెలుగుదేశంపార్టీకి సంబంధించిన అభ్యర్థులకు చక్కటి విజయావకాశాలు మెండుగా ఉన్నాయని వారు జోష్యం పలికారు. సుపరిపాలన, మాజీ ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, సుపరిపాలనలో తెలుగుదేశం పార్టీ విజయవంతంగా పరిపాలన చేస్తుందని, రాష్ట్ర ప్రజలు కూడా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయని, రాక్షస పాలనకు చరమగీతం పాడాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని వారు పేర్కొంటున్నారు. శుక్రవారం జరగబోయే ఎమ్మెల్సి ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం బలపరిచిన ఎమ్మెల్సి అభ్యర్థులు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు జుబేర్, అమర్, కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై ప్రత్యేక అదాలత్



**మైదుకూరు మార్చి 15, ప్రభాతవార్త**

మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ ప్రత్యేక అదాలత్ నిర్వహించారు. దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) చైర్ పర్సన్ మరియు ఫైనాన్స్ మేంబర్ శ్రీ కె రామమోహన్ రావు, మెంబర్ టెక్నికల్ శ్రీ ఎస్ఎల్ ఆంజనేయ అధ్యక్షతన మైదుకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జీవి.రామిరెడ్డి, డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై "ప్రత్యేక విద్యుత్ అదాలత్" 15.03.2023 బుధవారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగింది. కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) చైర్ పర్సన్, ఫైనాన్స్ నెంబర్ శ్రీ కె రామమోహన్‌రావు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలతో కార్యాలయానికి వచ్చినప్పుడు వారితో మమేకమై వారి విద్యుత్ సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని అధికారులకు సూచిం చారు. సంస్థపై వినియోగదారుని సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పని చేయాలని తెలియజేశారు.ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్ కు నలుగురు ఫిర్యాదుదారులు తమ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేశారు వీటిని రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని తెలియజేశారు. దువ్వూరు నుండి ఎం రామసుబ్బా నాయుడు, మైదుకూరు నుండి ఏ సంజీవయ్య, కాజీపేట నుండి జి మల్లారెడ్డి, మైదుకూరు నుండి శ్రీనివాసులు తమ విద్యుత్ సమస్య లపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ శ్రీ మల్లికార్జున, అధికారులు, ఫిర్యాదారులు పాల్గొన్నారు.